క్లుప్తంగా

9న మందసలో మంత్రి అప్పలరాజు ఎన్నికల ప్రచారం

మందస: మందస మండలంలో ఈ నెల తొమ్మిదో తేదీన మంత్రి సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు ఆదివారం తెలిపారు. తాళ్లగురంటి, బుడారి సింగి, భోగాపురం పంచాయతీల్లో నిర్వహించే ప్రచార కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

నేడు బొడ్డపాడులో మంత్రి ప్రచారం

పలాస: బొడ్డపాడు పంచాయతీలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఎన్నికల ప్రచారం చేస్తారు. ప్రచారాన్ని విజయవంతం చేయాలని బొడ్డపాడు ఎంపీటీసీ సభ్యురాలు మద్దిల పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాకన్నపల్లి, మామిడిమెట్టు తదితర గ్రామాల్లో ప్రచారానికి వెళ్తారన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై విచారణ



ఆక్రమణలపై విచారణ చేస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయితీ రైతుబజార్, ఒకటో అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలోని ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించుకున్నారని ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతి, ఈవో చింతాడ సన్యాసి పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై షేక్‌మహమ్మద్ అలి, ఐసీడీఎస్ అధికారులు ఆక్రమణలపై ఆదివారం విచారణ చేపట్టారు. రెవెన్యూ సర్వే నివేదిక ప్రకారం ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని, లేదంటే చట్టరీత్యా చర్యలు చేడతామని ఎస్సై హెచ్చరించారు. విచారణలో ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతి, మహిళా సంరక్షణా కార్యదర్శి ప్రమీళారాణి, వీఆర్వో అఖిల్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు

- టెక్కలి రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్



టెక్కలి: గంగాధరపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నూరుల్ కమర్

టెక్కలి: పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తనిఖీ చేశారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు, ఇంకా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సహాయ రిటర్నింగ్ అధికారి బాల మురళీకృష్ణ ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



ఓటుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని వీవోఏ ఎం.ఈశ్వరి అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో మండలంలోని కేశుపురంలో స్వయం సహాయక సంఘాలతో ఓటు హక్కుపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు తప్పకుండా ఓటు కోసం ఈనెల 15 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కిడ్నీ వ్యాధిపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాఖేష్

సోంపేట: మూత్రపిండాల వ్యాధిపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం వైద్యాధికారి యర్ర రాఖేష్ అన్నారు. సోంపేట పట్టణంలోని సంస్కార భారతి కళాశాల ఆవరణలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు బత్తుల షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన తర్వాత తీసుకోవల్సిన చర్యలను వివరించారు. సోంపేట, కంచిలి, కవిటి, మందస మండలాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

'ఫ్యాన్' ప్రభంజనం సృష్టించాలి

అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరువ చేసింది. ఐదేళ్లలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో నడిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వం ఈ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ సర్కార్ హయాంలో సంక్షేమ రాజ్యం సాధ్యమైంది. ఈ నేపథ్యంలో వచ్చేనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం చేపట్టారు.

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



టెక్కలి: పాతనౌపడలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: వింత వ్యాధితో బాధపడుతున్న బదకల జ్యోతిని అక్కున చేర్చుకుంటున్న పిరియా విజయ



ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురంలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

ఇచ్ఛాపురం రూరల్: జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. బాలకృష్ణాపురం గ్రామ పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, నాయకులు బోరుబద్ర మోహన్‌దాస్, సల్ల దేవరాజు, కారంగి మోహనరావు, దక్కత సూకయ్య, కాళ్ల నారాయణ, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్, సంతోష్ మండలా, ఎంపీటీసీ సభ్యులు ఆశి మందాకిని, పిట్ట హేమలత, బదకల పాపయ్య, ఆశి పురుషోత్తమరెడ్డి, తిప్పన నాగరాజురెడ్డి, రెడ్డి హేమశేఖర్, కాళ్ల దేవరాజు ఉన్నారు.

దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌ను గెలిపించండి

టెక్కలి: అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని పార్టీ నాయకులు అన్నారు. పాతనౌపడ, డెప్పి నౌపడ, జెండాపేట, సింగుమహంతిపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలు చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు కె.అజయ్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైస్ ఎంపీపీ పి.రమేష్, ఎం.కిషోర్, నాయకులు బి.తులసీరావు, డి.లోకేశ్వర్‌రెడ్డి, ఆర్.మురళీరెడ్డి, గౌడ శ్రీనివాసరావు, పి.వైకుంఠరావు, కామేశ్వర్‌రెడ్డి, కె.సూర్యం, బగాది ఢిల్లేశ్వరరావు, డి.కూర్మారావు, జీవన్, బి.రాజేష్, చంద్రయ్య, పి.మోహన్ ఉన్నారు.

ఉద్దానంలో జోరుగా ప్రచారం

మందస: మండలంలోని ఉద్దానం ప్రాంతంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇంటింటా ప్రచారం చేస్తూ.. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ఐదేళ్లలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉద్దానంలో జరిగిన సంక్షేమం, పథకాలు, మౌలిక సదుపాయాలు తెలిపారు. చిన్నబహడపల్లి, గుడ్డిమీదబహడపల్లి, సరియాపల్లి గ్రామాల్లో పర్యటించిన వారిలో ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ బత్తిని వెంకటరావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాగ్ర ఢిల్లేశ్వరరావు, డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ చిరంజీవి, పార్టీ నాయకులు వాసుదేవ, వైకుంఠరావు, భాస్కరరావు, మోహనరావు, వెంకటరావు, దున్న బుజ్జి, టి.ఆనందరావు పాల్గొన్నారు.

తీరప్రాంత గ్రామాల్లో..

సంతబొమ్మాళి: మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన గెద్దలపాడు, పిట్టవానిపేట, గొలుగువానిపేట, లక్కివలస, రెడ్డిక మరువాడ గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తీర ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ శ్రీరంగం వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యుడు చింతల రాజులు, నాయకులు పి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సతీష్, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకష్ణ, గంట ఈశ్వరరావు, ఎస్.రాజారావు, జె.బాబూరావు, ఆర్.రామిరెడ్డి, ఎస్.వెంకటేష్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. పాత్రకొండ పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు తెలియజేయడంతోపాటు చేకూరిన లబ్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సర్పంచ్‌లు తడక జోగారావు, బేసి ఖగేశ్వరరావు, సకలా బత్తుల హరీష్, బతకల విశ్వనాథం, ఎంపీటీసీ సభ్యురాలు అభేటి భూలక్ష్మి, నాయకులు గొరకల ధర్మారావు, బేసి పురుషోత్తం, ఢిల్లీరావు ఉన్నారు.

సంక్షేమానికి మద్దతివ్వండి

టెక్కలి: దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ గడపకూ నేరుగా సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించే విధంగా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. టెక్కలి మేజర్ పంచాయతీ పరిధి చిన్నబజారు, గొల్లవీధి, రెడ్డికవీధి, కచేరీవీధి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ కుటుంబం దువ్వాడ శ్రీనివాస్‌ను ఘనంగా స్వాగతించారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనతో పాటు ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని శ్రీనివాస్ కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, ఎంపీటీసీ సభ్యులు వి.శ్రీధర్‌రెడ్డి, పి.హేమలత, డి.శాంతామణి, నాయకులు జి.గురునాథ్‌యాదవ్, ఎస్.సోమేష్, కె.తిరుమల, ఎస్.శంకర్, బి.కార్తీక్, వి.అశోక్, డి.పోలయ్య, ఆదినారాయణరెడ్డి, గోపాల్, కృష్ణారావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం ఉన్నారు.

గౌతు కుటుంబం అభివృద్ధిని విస్మరించింది:మంత్రి అప్పలరాజు



కాశీబుగ్గ: ఎన్నికల ప్రచారంలో మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: అరవై ఏళ్లు పరిపాలించిన గౌతు కుటుంబం పలాసకు ఏమీ చేయలేదని.. అభివృద్ధిని విస్మరించిందని వైఎస్సార్‌సీపీ పలాస అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఏమైనా చేసిఉంటే చూపించాలని కోరారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఆదివారం ఉదయం, సాయంత్రం వేళల్లో 22, 23, 25, 27 వార్డులో ప్రచార కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రతీ ఇంటికి కుళాయిల ద్వారా మంచినీటిని అందిస్తామని అన్నారు. ఇప్పటికే శంకుస్థాపన పనులు పూర్తయినట్టు గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, సవర సోమేశ్వరరావు, శంకర్ పండా, బోర చంద్రకళ, పిచ్చుకల ఆజయ్, నాయకులు గూన మన్మతరావు, రోణంకి శాంతికుమారి, పోతనపల్లి హరిప్రసాద్, బడగల బల్లయ్యనాయుడు, దున్న సత్యం, గౌరీ త్యాడీ, బమ్మిడి సంతోష్, కొర్ల శిరీషా ఉన్నారు.



మందస: చిన్నబహడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంతబొమ్మాళి: గెద్దలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, నాయకులు



సంతబొమ్మాళి: లక్కివలసలో దర్జీ పనిచేస్తున్న దువ్వాడ శ్రీనివాస్



సోంపేట: పాత్రకొండలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ తదితరులు



టెక్కలిలో దువ్వాడ శ్రీనివాస్‌కు నీరాజనాలు పడుతున్న స్థానికులు

వైఎస్సార్‌సీపీలో చేరిన గిరిజన యువత



పార్టీలో చేరిన యువకులతో మంత్రి అప్పలరాజు

మందస: టంగరాపుట్టి పంచాయతీకి చెందిన గిరిజన యువకులు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఆదివారం చేరారు. మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో, సర్పంచ్ సవర నవిత ఆధ్వర్యంలో సవర నారాయణ, రవి, శ్రీను, రాజకుమార్, ప్రేమనాథ్, జయరాజ్ తదితరులు చేరగా, వారికి కండువాలు వేసిన మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఇన్నాళ్లు టీడీపీని నమ్మి మోసపోయామన్నారు. వైఎస్సార్‌సీపీ విజయానికి తమవంతు కృషి చేస్తామని యువకులు చెప్పారు. జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జి సవర డొంబురు ఉన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 30వ వార్డుకు చెందిన సుమారు 40 మంది యువకులు మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేశారు. పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. వీరందరికీ మంత్రి సీదిరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు ప్రతినిధి సుజాత పండా ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మచ్చ ధనరాజ్, కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ ఉన్నారు.



కాశీబుగ్గ: పార్టీలో చేరిన వారితో మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కవిటి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు మనమంతా కృషిచేద్దామని పలువురు వక్తలు అన్నారు. ఖాజూరు గ్రామంలో జైభీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జైభీమ్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి డొప్ప వెంకటరావు, కవిటి మండల దళిత సంఘ పెద్దలు బరు రామకృష్ణ, బరు భాస్కర్, యువజన సంఘ నాయకులు బర్రు సురేష్, మనోజ్ రాజేష్ ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని మారిటైన్ బోర్డు చైర్మన్, టెక్కలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కాయల వెంకటరెడ్డి అన్నారు. తాళ్లవలస గ్రామంలో పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో ఆదివారం సమమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు శ్రమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు తెలియజేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు కె.సతీష్, నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, ఎం.నాగభూషణరావు, ఆర్.రామిరెడ్డి ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా



కోటబొమ్మాళి: చిట్టివలసలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు

కోటబొమ్మాళి: టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. చిట్టివలస సచివాలయం పరిధిలో 12 మంది, కొత్తపల్లి సచివాలయం పరిధిలో 12 మంది వలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. ప్రభుత్వ పథకాలు అందజేయడంలో స్వచ్ఛందంగా ప్రజలకు సేవచేశామని, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమపై టీడీపీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేసి సేవలకు ఆటంకం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే స్వచ్ఛందంగా రాజీనామా చేశామన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తమను సత్తాచూపించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు.



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో రాజీ నామాపత్రాలతో వలంటీర్లు

ఒడియా టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన



టెక్కలి: విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటో అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు



కాశీబుగ్గ: మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాసరావు



సోంపేట: విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎంఈవో ఎస్.జొరాడు, ఒడియా ఉపాధ్యాయులు

టెక్కలి: ఏపీ ఒడియా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఒడియా టాలెంట్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. దీనికి విద్యార్థుల నుంచిఅనూహ్య స్పందన లభించింది. టెక్కలి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థులు హాజరై తమ ప్రతిభను నిరూపించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో టెక్కలి ఒడియా పాఠశాలకు చెందిన మనోజ్ బారిక ప్రథమ, హేమంత్, సుభశ్రీ పండా తృతీయ స్థానంలో నిలిచారు. ఉపాధ్యాయులు సుభాష్, జుదిష్టి, శ్యామలావతి, మురళీ, నందా, శ్యామలదేవి, శోభారాణి, ఇందిర, రవీంద్ర, తపస్వీ, ప్రతిమ, రంజుక్త పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టాలెంట్ పరీక్ష జరిగింది. నల్ల నాగేశ్వరరావు చీఫ్ ఎగ్జామినర్‌గా, లలితకుమారి, బిరిని బిశ్వల్‌గా ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు. లిఖిత ప్రియ బెహరా, వైష్ణవి పాణిగ్రాహి, శ్రీను సబర మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. వీరికి మండల విద్యాశాఖ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ సత్యం బహుమతులు ప్రదానం చేశారు. గౌరవ అధ్యక్షులు ఖగేశ్వరదొర, ఎల్.ఎన్.పండా, చక్రపాణి, ప్రధానో, అపోటా పలాస మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.నాగేశ్వరరావు, నాగేశ్వర పాత్రో పాల్గొన్నారు.

సోంపేట: పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు దోహదపడతాయని విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు అన్నారు. బేసిరామచంద్రాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి మేధాసమ్మాన్ ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. 70 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. పరీక్షల్లో ప్రతిభకనబర్చిన వారికి ఉపాధ్యాయులు జ్ఞాపికలు అందజేశారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి, కేంద్రకమిటీ సభ్యులు రఘునాథ పాడి, ఎస్.గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: కంచిలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మండలంలోని 12 పాఠశాలలకు చెందిన ఐదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు జ్ఞాపికలు అందజేశారు. విద్యాశాఖాధికారి ఎస్.శివరాం ప్రసాద్, ఉపాధ్యాయులు భాస్కరపాడి, ఎం.వెంకటరావు, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గాప్రసాద్ పాడి, భగీరధి నాయక్ పాల్గొన్నారు.

కవిటి: పెద్దమెళియాపుట్టుగలో ప్రతిభ పరీక్ష జరిగింది. 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఎంఈవో ధనంజయమజ్జి బహుమతులు అందజేశారు. ఆపోటా కేంద్ర కమిటీ సలహాదారు ప్రమోద్ కుమార్ పాఢీ పర్యవేక్షణలో పరీక్ష జరిగింది. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగరాజ్ పట్నాయక్, చిన్న మెళియాపుట్టుగా ఉపాధ్యాయుడు శ్రీధర్ సామంత్ ఆర్థికసాయం చేశారు.



కంచిలి: విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం



కవిటి: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఈవో ధనంజయమజ్జి

హనుమాన్ చాలీసా పారాయణ

శ్రీకాకుళం కల్చరల్: చిన్మయమిషన్ నిర్వాహకులు పరాత్మానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో బలగలోని హరే రామ మందిరంలో ఆదివారం చిన్నారులచే హనుమాన్ చాలీసా పారాయణ జరిగింది. ఇక్కడ బాలవిహార్ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని ఎవరైనా తమ పిల్లలను ఇక్కడి పంపవచ్చని చిన్మయా మిషన్ ప్రతినిధి కూనపులి వెంకటేశ్వరులు తెలిపారు.